RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పంబిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 19 పేజీలు - 5 వెల - 02/- శుక్రవారం 13 డిసెంబర్ 2024



## సీఎం రేవంత్ రెడ్డి
# ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు.ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీతో పాటు సీనియర్? నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్? ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్




- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 12:** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో వివరాలు 2లో

## మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం

- మల్లు భట్టి విక్రమార్క




## ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి




## రైతుకు బేడీలు వేయడం
# అమానవీయం



- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 12 :** గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి వివరాలు 2లో


## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక




# కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు






# పొరపాట్లకు తావులేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 12 :** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు 2లో

## ఛతీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**• 12 మంది మావోయిస్టులు మృతి**



**అక్షర వేదం/బస్తర్, డిసెంబర్ 12:** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 12:** తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావుతోపాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు ఈ సంఘటనను ఖండించారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిరసన సెగ

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 12:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్

(మొదటి పేజీ తరువాయి)

సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చువుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

## రైతుకు బేడీలు వేయడం అమానవీయం

(మొదటి పేజీ తరువాయి)

అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

## మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం: మల్లు భట్టి విక్రమార్క

**అక్షర వేదం/ఢిల్లీ,డిసెంబర్ 12 :** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్



చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- **మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు**
- **పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!**
- **దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు**

**అక్షర వేదం/ఢిల్లీ,డిసెంబర్ 12 :** దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరపున న్యాయవాదులు వ్యతిరేకించారు.



## పొరపాట్లకు తావులేకుండా సర్వే

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

## కోర్టుకు హాజరు కాలేకపోతున్నా మరో తేదీ ఇవ్వండి

**• నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ**



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 12:** సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

# దత్తాత్రేయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు శంకుస్థాపన

- ముఖ్య అతిథులు మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్
- స్థానిక కార్పొరేటర్ చందర్ గౌడ్




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 12:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ దత్తాత్రేయ నగర్ కాలనీలో 89.50 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం కాలనీ అధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కోఆప్షన్ మెంబెర్ బ్రహ్మయ్య గౌడ్,కంటెస్టెడ్ కార్పొరేటర్ కుర్రి శంకర్ కాలనీ వాసులు స్వాగతం పలికారు.మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం రెండు తమకు సమ ప్రాధాన్యతని కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు.కాలనీ అధ్యక్షుడు తిరుపతి రావు మాట్లాడుతూ యంగ్ డైనమిక్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మీద కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మరియు స్థానిక కార్పొరేటర్ చందర్ గౌడ్ నాయకత్వంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది అన్నారు. అభివృద్ధిలో భాగంగా మా దత్తాత్రేయ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మూడో డివిజన్ ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయగలరని వారిని కోరారు. కాలనీ కమిటీ హాల్ కు దేవాలయానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు తుషార్ మెహేత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ శంకర్ బాబు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ శరణప్ప, ట్రెజరర్ లక్ష్మీ కుమార్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ప్రశాంత్ మరియు రాజేంద్ర కుమార్,కాలనీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రెడ్డి, రావుల రాజు యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అభిషేక్ జి.సైదులు,పి.సైదులు,క్రాంతి చారి, వై ఎల్ వి రమణ, కాలనీ మహిళా మణులు మరియుకాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఆర్జీ-3 జి.యం...




**అక్షరవేదం/రామగిరి:** నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్య్రమాన్ని అర్జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్ ఓ టు జియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరిలు ఆర్.మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయమందించిన మానవతావాదులు..!

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 12:** సింగరేణి ఓ.సి.పి 5 లో బిఈఎంఎల్ సర్వీస్ ఇంజనీర్‌గావిధులు నిర్వహిస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యుడు గుర్రం ఎర్రయ్య ఆధ్వర్యంలో గురువారం కాంట్రాక్టు ఉద్యోగి విలాసాగరం సంజీవ్ కు లక్ష14వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంజీవ్ కు డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతుండగా ,అతని కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకున్న బిఈఎంఎల్ ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగులు, రామగుండం ఎస్బిఐ బ్రాంచి ఉద్యోగి గర్వంద సంధ్య-మహిపాల్ స్పందించి లక్ష14వేల రూపాయల చెక్కును డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.యస్.శర్మ చేతుల మీదుగా బాధితుడు మామ నాగ వెల్లి రాములు, బంధువు సుందరగిరి సుధాకర్ లకు అందించారు. బాధితుడికి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన ఎర్రయ్యను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.




# 57 సంవత్సరాల తర్వాత పునః ప్రారంభం కానున్న సంతోష్ ట్రోఫీ...




**అక్షర వేదం/హైదరాబాద్:** 57 సంవత్సరాల తర్వాత హైదరాబాద్‌లో సంతోష్ ట్రోఫీని ప్రారంభించబోతున్న తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి , తెలంగాణ ఎంపీలు, మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.తెలంగాణలో ఈ తరహా ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం రాష్ట్ర యువతకు ఉత్తేజాన్నిచ్చేలా ఉండటమే కాకుండా, క్రీడా రంగంలో రాష్ట్ర కీర్తిని దేశవ్యాప్తంగా పెంచుతుందని తెలిపారు. సంతోష్ ట్రోఫీ ద్వారా క్రీడాకారులకు అవకాశాలు పెరగడంతోపాటు, రాష్ట్రంలోని క్రీడా అభివృద్ధికి ఇది దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# అదాని వ్యవహారంపై మోదీ సమాధానం చెప్పాలి




**అక్షరవేదం/పెద్దపల్లి:** ప్రధాని నరేంద్ర మోడీ అదాని వ్యవహారంపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రోజున సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అదానిపై అమెరికా చేసిన ఆరోపణలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని, ఈ విషయమై కనీసం పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడిన, బిజెపి ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తుందని, ఈ మొత్తం వ్యవహారంపై పార్లమెంట్లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. అదానికి, బిజెపి ప్రభుత్వానికి మధ్య ఉన్న ఒప్పందాలను ప్రధాని మోదీ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని ప్రకటించారని, ఇప్పటివరకు కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు వచ్చేటట్లు కార్యాచరణ రూపొందించి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. ఈనెల 26 నుండి రాష్ట్రంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో, ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్...దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, కర్షకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమిష్టిగా పోరాడి ప్రభుత్వం మెడలు వంచైన తమ హక్కులు సాధించుకోవాలని, దానికి సిపిఐ పార్టీ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని, సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిపే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ... అనేక ఉద్యమాలకు నిలయంగా సిపిఐ పార్టీ ముందుంటుందని, ప్రభుత్వాలు మారిన బడుగు బలహీన వర్గాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో, ప్రతి గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోశిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కే. కనకరాజ్,తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, చంద్రగిరి ఉదయకుమార్, మానస్ కుమార్, సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యార్థి సంఘం నాయకులు 80 మంది శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖని పోలీసులపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తాం..!

- పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారు: బిజెపి

**అక్షరవేదం/పెద్దపల్లి:** బిజెపి రాష్ట్ర పిలుపులో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో జరిగిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలతో ఏడాది గడిచిందని నిరసనలో భాగంగా బుధవారం గోదావరిఖనిలో బైక్ ర్యాలీ చేపడితే పోలీసులు అడుగడుగునా అడ్డుకొని విచ్ఛిన్నం చేసే కుట్ర చేశారని నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి ఆరోపించారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి, మేరుగు హనుమంతు గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని ప్రజలకు ఇచ్చిన అమీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అందులో మహిళలకు రూ"2500 పెన్షన్ ఏడాది గడిచి 30వేలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాకీ పడిందని, నిరుద్యోగులకు రైతులకు నష్టం చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా అభివృద్ధి పేరిట కూల్చివేతలు చేస్తూ ప్రజలను భయాందోళనకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితులకు న్యాయం చేస్తామని నష్టపరిహారం ఇప్పిస్తామని అన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఏడాది గడించిందని హామీ ఏమైందని ప్రశ్నించారు. లింగాపూర్ ఎస్సీ కాలనీ నష్టపరిహారం ఇప్పించదలేదని, స్థానిక యువకులకు ఉద్యోగాలు, బండల వాగు ప్రాజెక్ట్ అంతర్గాం బర్మ కాందీ శీకుల సమస్యలు, ఆటో డ్రైవర్ల దుస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న బిజెపి బైక్ ర్యాలీని విచ్ఛిన్నం చేసెందుకు పోలీసులు అడుగడుగునా అడ్డంకుల సృష్టించారని, ఎమ్మెల్యే మెప్పుకోసం గోదావరిఖని పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల పని చేస్తున్నారని, ఇట్టి విషయంపై కేంద్ర హోమ్ శాఖకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా పోలీసులు పని చేయాలి కానీ పార్టీ కార్యకర్తల మీ ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై చార్జిషీట్ విడుదల చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు పిడుగు కృష్ణ, జక్కుల నరహరి తదితరులు పాల్గొన్నారు.



# వరి కోయ్యలు కాల్చొద్దు కలియదున్నాలి



**అక్షరవేదం/వేమనపల్లి(చెన్నూరు):** వరి కోతల అనంతరం మిగిలి ఉన్న వరికోయ్యలను కాల్చకుండా పంట పొలంలో కుళ్లింపజేయాలని వేమనపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తారణ అధికారి రోక్సర్ సుల్తానా సూచించారు.గురువారం జిల్లెడ,సూరారం రైతులతో సమావేశమైన ఆమె వరి కొయ్యలు కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం జరుగుతుందని అదే విధంగా భూములోని పోషకాలైన నైట్రోజన్,ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోతాయని దానివల్ల అపారమైన నష్టం జరగడమే కాకుండా భూమిలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు కూడా నశిస్తాయి.అలా చేయకుండా వరి పంట కోసిన తర్వాత నీరు పెట్టి అందులో ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ 10 నుంచి 15 కిలోల యూరియా చల్లి మురుగపెట్టాలని ఆ తర్వాత దానిని కలియదున్నాలని సూచించారు.ఈ విధంగా చేయడం వల్ల భూమిలోని సేంద్రియ కార్బన పదార్థాల నిల్వలు పెరుగుతాయని ఇవి సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగపడతాయని రైతులకు తెలియజేశారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిచిన పెద్దపల్లి ఎంపీ...



**అక్షర వేదం/మంచిర్యాల:** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఈరోజు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా మంచిర్యాల, రామగుండం, మరియు పెద్దపల్లి రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ అందుబాటులోకి తేవాలంటూ ప్రత్యేక అభ్యర్థన చేశారు.రైల్వే మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కేటాయింపు మరియు హాల్టింగ్ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకునేందుకు హామీ ఇచ్చారు. ఈ అభ్యర్థనలు అమలు కావడం ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతోపాటు, స్థానిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది అని ఎంపీ వంశీ తెలియచేయడం జరిగింది.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**అక్షరవేదం/వేమనపల్లి(చెన్నూరు):** నీల్వాయి డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని నీల్వాయి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని హెప్సిబా గురువారం పరిశీలించారు.అనంతరం కొనుగోలు కేంద్రంలో వడ్లను పరిశీలించారు.వరిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు.సన్న రకం వడ్లకు రూ.500 ప్రభుత్వం అందించే బోనస్ ను పొందాలని,వరి ధాన్యంలో 17 తేమ శాతం మించకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు.

# జిల్లాలో పిడిఎస్ రైస్ 40 కింటల్లు పట్టివేత




**అక్షరవేదం/పెద్దపల్లి:** గురు వారం పెద్దపల్లి జిల్లాలో పిడిఎస్ రైస్ 40 కింటల్లు ఎపి 25 డబ్ల్యూ 7489 గల వ్యాన్లో తరలిస్తుండగా సివిల్ సప్లై అండ్ పత్రికా సోదరులు కలిసి వ్యాన్ ని రంగంపల్లిలో ఆపి దాన్ని చూడగా దాంట్లో పిడిఎస్ రైసు దొంగతనంగా వేరే చోటికి తీసుకపోతుండగా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ ఇన్ఫర్మేషన్ ఇచ్చినా తర్వాత పోలీసులు వచ్చి వ్యాన్‌ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇచ్చే బియ్యం ని వేరే దారి పట్టిస్తున్న అధికారుల మీద చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐఎన్‌టీయుసి ఆఫీస్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కోట రవీందర్ రెడ్డి...




**అక్షరవేదం/రామగిరి:** సెంట్రనరీ కాలనీ ఐఎన్టీయూసీలో ప్రెస్ సమావేశంలో %=+%-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆలోచనలు తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన పనులు, రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, మహిళల సంక్షేమం కోసం గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విషయాలను వివరించారు, ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ గురించి ప్రభుత్వ తో మాట్లాడిన సందర్భం.ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక మరియు లాభాల గురించి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు గురించి, సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం శ్రీభట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరియు జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించిన ఘనత మన ప్రభుత్వాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, సెంట్రల్ ఆర్గనైజ్ కార్యదర్శి మడ్డి రాజు కుమార్, నారెడ్ల శ్రీనివాసరావు, తాళ్ల పెల్లి నారాయణ, జి వెంకటస్వామి, రామిళ్ళ మనోహర్, ఈ సదానందం, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కొలానిల్, వెంకటేష్, పాండు పాల్గొన్నారు.

# మాతా శిశు హాస్పటల్‌లో కరువైన గైనిక్ సిబ్బంది..



**అక్షరవేదం/మంథని:** కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 7 కోట్లు నిధులచే నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మంథని మండలానికి ఏర్పాటు చేయబడ్డ మంథని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో సరైన విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయలేకపోతున్నది. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ.మంథని మండలానికి ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ప్రసూతి సేవలు అందించడానికి చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించడం కోసం గాను ఏర్పాటు చేయబడ్డ ఈ దావఖానలో ప్రసూతి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ లేకపోవడం బాధాకరం.ఈ హాస్పటల్ లో గర్భిణీలకు సరైన సమయానికి వైద్య సేవలు అందక నిర్లక్ష్య వ్యవహార శైలితో వైద్య సిబ్బంది వ్యవహరించి పురిటీలోనే ప్రాణాలు పోయినా సందర్భాలు ఎన్నో.?ఇప్పటికైనా పెద్దపల్లి డిఎంఎచ్ ఓ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి సరైన రీతిలో త్వరితగతిన పరిష్కారం ఏర్పాటు చేసి కొత్త డాక్టర్లు ఏర్పాటు చేసేదిశగా ప్రయత్నం చేయాలనిబీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు..

# శిశు మరణాల కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య అధికారి...



**అక్షర వేదం/పెద్దపల్లి:** ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష కమిటి సమావేశం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఇండియాలో 1000 సజీవ జననాలకు 25, తెలంగాణలో 23 కాగా మన జిల్లాలో 7 మంది శిశు మరణాలు జరుగుతున్నాయి అని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నవంబర్ 2024 వరకు జరిగిన శిశు మరణాలు 35 నమోదు కాగా వాటిలో 6 శిశు మరణాల కేసులను ఎంపిక చేసి వాటి పైన సమీక్ష నిర్వహించడమైనది. వీటిలో నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువుతక్కువగా పుట్టిన పిల్లలు, జ్వరం వచ్చి ఫిట్స్ తో చనిపోయిన పిల్లలు, ఉమ్మ నీరు మింగడం వలన చనిపోయిన పిల్లలు, కొందరు పాలు పట్టిన తరువాత తల్లి సరిగా భుజం పైన వేసుకొని శిశువును చేతితో తట్టకపోవడం వల్లన పొలిమారి పాలు శ్వాస నాళంలోకి పోవడం వలన చనిపోయారు. తల్లికి బి.పి. పెరగడం వలన చనిపోయిన శిశువులు, కావున గర్భిణికి సరియైన పోషణ అందిస్తూ, మానసికంగా ఆనందంగా ఉంచి బి.పి పెరగకుండా చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించాలి అని, శిశువులలో ఏమైనా ప్రమాద చిహ్నాలను గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళె విదంగా ప్రోత్సాహించాలని, భవిష్యత్తులో జిల్లాలో పిల్లల మరణాలు తగ్గాలని వైద్యాధికారులను, ఎ.ఎన్.ఎం.లను, ఆశాలను ఆదేశించారు. ఈ సమావేశంలో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్ అండ్ ఐ), మాతా శిశు కేంద్రం నుండి డా. శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్, డా. టి. రవిందర్, పిడియాట్రిషియన్, డా. స్రవంతి, గైనాకాలజిస్ట్, శ్రీమతి వి. పద్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన కోలనూర్, ఎలిగేడ్, రాఘవాపూర్, గద్దలపల్లి మరియు గర్రెపల్లి ల వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్-12:** డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు జే .అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామయ్యపై ఆరోపణలు అవాస్తవం: ఏఐటీయుసి



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 12:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పై ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇనుముల రాజమొగిలి తన మెడికల్ అన్ ఫిట్ విషయం లో చేసిన ఆరోపణలు అవాస్తవాలని, ఎలాంటి నిజం లేదని కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, సీతారామయ్య పై రాజమౌళి చేసిన ఆరోపణలను ఖండించారు. రాజమొగిలి మెడికల్ అన్ ఫిట్ విషయం లో ఫిట్ ఫర్ సేం జాబ్ అని వచ్చిన తర్వాత సీతారామయ్య ను కలిశాడని, అప్పుడు సీతారామయ్య మన కార్యకర్త అనే ఆలోచనతో అధికారుల తో మాట్లాడి ప్రయత్నం చేద్దామని అన్నారని వారు తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ విషయం లో సీతారామయ్య రాజమొగిలి వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోలేదని, అవినీతి కి పాల్పడలేదని వారు పేర్కొన్నారు. సీతారామయ్య పై రాజమొగిలి చేసిన ఆరోపణలు అవాస్తవాలని ఎలాంటి నిజం లేదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పులేటి తిరుపతి, షేక్ అజీం, వి.సుమన్, ఆర్.మహేష్, ఎరవెల్లి రాజయ్య, బండి సతీష్, వి.కిరణ్, కే.రాజేష్, జనగామ జగదీశ్వర్, పల్లె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు...





**అక్షర వేదం/కాటారం:** ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శైలజ రామయ్య దంపతులు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు పండ్లరసాలతో అర్చకుల వేదమంత్రాలు మధ్య అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్ కు విశేష ఉపచార పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి దత్త హెూమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దేవాలయానికి విచ్చేసి దత్తుని సేవలో తరించారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు.

# కళాకారుల నజరానాపై హర్షం

- తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక



**అక్షర వేదం/హైదరాబాద్:** తెలంగాణ కవులు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం 300 గజాల ఇంటి స్థలంతో పాటు కోటి రూపాయల నజరానను ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపింది. గురువారం ఆకాంక్షల వేదిక రాష్ట్ర కార్యాలయం నుండి చైర్మన్ గోధుమల కుమార్ స్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఉద్యమకారులతో రాష్ట్రం సాధించి గద్దెనెక్కిన కేసీఆర్ ఉద్యమకారుల జీవితాలతో ఆడుకుంటూ నియంత పాలన కొనసాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల ఓటు ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన తెచ్చుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఉద్యమకారులను గుర్తించుటకు ఉద్యమ కమిటీని ఏర్పాటు, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పోస్టులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ





**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ ని రామగుండం కమిషనర్ ఎం .శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డ్స్ పరిశీలించి పోలీసుల పనితీరు తెలుసుకొని అనంతరం మీడియాతో మాట్లాడారు . జూలపల్లిలో ప్రశాంతమైన వాతావరణం ఎలాంటి క్రైమ్ కేసులు లేవని పోలీసుల కు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పోలీసులకు ప్రజలు తెలియజేయాలని పోలీసులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి చేతన. ఏసీపి గజ్జి కృష్ణ. సిఐ సుబ్బారెడ్డి. ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత రక్త పరీక్షలు



**అక్షరవేదం/పెద్దపల్లి:** హనుమంతంపేట అంబేద్కర్ కాలనీలో రక్తహీనతతో బాధపడుతున్న వారిని గమనించి క్రిస్మస్ మాసం పల్లె శాంతిరాజు రక్త పరీక్షలు నిర్వహించి.. రక్తహీనతతో బాధపడుతున్న ఇరవై మంది సభ్యులకు గురువారం ఉచితంగా నాలుగు బ్లడ్ సిరప్స్ అందజేయడం జరిగింది.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి: జిఎం



**అక్షరవేదం/గోదావరిఖని: డిసెంబర్12:** ఆర్జీ1 జిఎం కార్యలయంలో గురువారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ పై గనులు, డిపార్ట్ మెంట్స్ ఉన్నతాధికారులతో జియం లలిత్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లడుతూ, సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 23న జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో వివిధ శాఖల స్టాళ్లను గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. 19న గృహశోభ పోటీలు, వెల్ బేబి షో పోటీలు, 20న మహిళలచే దీపాళంకరణ పోటీలు, 21న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించబడునని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గోపాల్ సింగ్, ఆంజనేయులు, డా" కిరణ్ రాజ్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, చంద్ర శేఖర్, కిరణ్ బాబు, ధనలక్ష్మి భాయి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లర్లు జరిగే సమయంలో వజ్ర వాహనందే ప్రధాన పాత్ర: సీపీ

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్12:** నూతనంగా సాయుధ దళంలో చేరిన (ఎఆర్) కానిస్టేబుళ్ళకు గురువారం కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఎఆర్ పోలీసు విధులలో బాగంగా అల్లర్ల సమయంలో ఉపయోగించే పోలీస్ వజ్ర వాహనం గురించి సీపీ ఎం శ్రీనివాస్ అవగాహన కల్పించారు. అల్లర్లు జరిగే సమయంలో స్మోక్, స్టన్ గ్రైనేడ్ (భారీ శబ్దం తో కూడిన) సెల్స్ ఏవిదంగా ఫైర్ చేయాలనీ స్వయంగా ఫైర్ చేసి వివరించారు. సిపి మాట్లాడుతూ, పోలీస్ వజ్ర వాహనం ప్రధానంగా తీవ్రమైన అల్లర్లు చోటుచేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పోలీసులకు వజ్రా యుధంలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వాహనంలో 12 మంది సిబ్బంది సైతం ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ లు పాల్గొన్నారు.





# బోడుప్పల్‌లో నలబీమ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్,12:** గురువారం రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెడ్డిస్ కాలనీ మెయిన్ రోడ్డులో నలబీమ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. నలబీమ రెస్టారెంట్ ప్రొపరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అంగులతో, మంచి టేస్టీతో అన్ని రకాల టిఫిన్స్,వెజ్ నాన్ వెజ్ వంటకాలు,చికెన్,మటన్ బిర్యానీ,ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్, ఐస్ క్రీమ్స్ అందుబాటులో వుంటవి. రుచికి, శుభ్రతకు,నాణ్యతకు పెట్టింది పేరు నలబీమ రెస్టారెంట్ మా ప్రత్యేకత చైనీస్, ఇండియన్,తందూరి కబాబ్,నూడిల్స్ ఇలా అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బోడుప్పల్, చెంగిచెర్ల ప్రాంత ప్రజలకు మంచి రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తామని మనవి చేస్తున్నాను.మా రెస్టారెంట్ ఓపెనింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను.బోడుప్పల్ మున్సిపల్ పరిధి ప్రజలకు తెలియజేయునది ఏమనగా పుట్టినరోజు, పెళ్లిరోజు,ఎంగేజ్మెంట్ శుభకార్యాలకు బంక్వెట్స్ హాల్ అందుబాటులో ఉంటవి. బుకింగ్స్ కొరకు మా నెంబర్ 97030 00864 కి సంప్రదించాలని తెలిపారు.

# మంత్రి నితిన్ గట్కరిని కలిసి జాతీయ రహదారుల అభివృద్ధికి అనుమతులు కోరిన సిఎం రేవంత్ రెడ్డి...



**అక్షర వేదం/న్యూఢిల్లీ:** తెలంగాణ మణిహారం రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రానికి సంబంధించి పలు జాతీయ రహదారులు, ఇతర రహదారుల వివరాలను అందించి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు.దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్ తో అనుసంధానించే ఎన్.హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, అందుకు 2024-25 బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని, ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కోరారు. పర్వత్ మాల ప్రాజెక్ట్ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వారిలో సీఎం తో పాటు పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, సురేష్ షేట్కర్, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, రాయసాయం రఘురామిరెడ్డి, కడియం కావ్య , ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- వైద్య రంగానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట
- యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాది



**అక్షర వేదం/హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 12:** లింగాల గణపురం మండల కేంద్రంలోని పి.హెచ్. సి సెంటర్ కు మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. మాట్లాడుతూ..పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.లింగాల గణపూర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్?? సేవలు వినియోగమౌతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. లింగాల గణపురం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు. అందుకు సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు అంబులెన్స్ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, వైద్య అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంటాక్ట్ కార్మికులపట్ల వివక్షతను ఖండించండి: మధు




**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 12:** ఒకే కుటుంబం - ఒకే గమ్యం - ఒకే లక్ష్యం ఇది సింగరేణి నినాదం.. కానీ ఆచరణలో సింగరేణిలో ఒకే కుటుంబం లేదు. అధికారుల కుటుంబం వేరు, పర్మినెంట్ కార్మికుల కుటుంబం వేరు, కాంట్రాక్టు కార్మికుల కుటుంబం వేరులాగా సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్నది. సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంటాక్ట్ కార్మికులను బానిసలుగా, రెండవ తరగతి పౌరులుగా చూస్తూ అడుగడుగునా వివక్షత పాటిస్తున్నదని. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఆరోపించారు. గురువారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం గోదావరిఖని శ్రామిక భవన్లో దూలం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మధు మాట్లాడుతూ, నేడు కోల్ ఇండియా వేతనాలు అమలులో , కార్మికులకు వారి కుటుంబసభ్యులకు వైద్య సదుపాయం కల్పనలో , క్యాంటీన్ సౌకర్యం , పండగ, జాతీయ సెలవులు అమలులో , వృత్తి పన్ను మినహాయింపు, ఖాళీ క్వర్టర్స్ కేటాయింపులో, కేటగిరి ఆధారంగా సెమిస్కిల్డ్, స్కిల్డ్ , హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించడంలో, మైన్స్ చట్టం, కాంట్రాక్టు లేబర్ చట్టం, ఇతర చట్టాలను అమలు చేయడంలో చివరికి ప్రమాదంలో మరణిస్తే 20లక్షల నష్టపరిహారం ఇవ్వడంలోనూ కాంటాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షత పాటిస్తుందని ఆరోపించారు. 23న సింగరేణి యాజమాన్యం సింగరేణి ఆవిర్భావ (పుట్టినరోజు) వేడుకలకు సిద్ధమవుతుంది. ఘనంగా జరపాలని భారీగా నిధులను కూడా కేటాయించింది. పుట్టినరోజు వేడుకలు అంటే కుటుంబంలోని సభ్యులందరూ ఆనందంగా హాజరుపుకోవాలి. కానీ కాంట్రాక్టు కార్మికులను పస్తులు వుంచి, వాళ్ల సమస్యలు పరిష్కరించకుండా వాటిపై ప్రకటన చేయకుండా సింగరేణి యాజమాన్యం ఉత్సవాలకు సిద్ధమవుతుంది. ఈ నేపధ్యంలో సింగరేణి డే సందర్భంగా నిరసనలు తెలపడం బాధాకరమైనప్పటికీ నిరసనలు పిలుపు ఇవ్వాల్సిన పరిస్థితిని సింగరేణి యాజమాన్యమే సృష్టించిందన్నారు. సమస్యల పరిష్కారంకై డిసెంబర్ 23లోపు చోరవ చేసి కాంట్రాక్టు కార్మికసంఘాలతో చర్చలు జరపాలన్నారు. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఏ ముత్యం రావు, నాయకులు ఉల్లి మొగిలి, ఎ భూమయ్య, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఏ రామన్న, సమ్మయ్య, అరవింద్, ఎ రవి, అరవింద్, రాజు, లక్ష్మణ్, రాజన్న తో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# మోస్టు వాటెండ్ గంజాయి డాన్ అంగూర్ బాయ్ అరెస్టు...

- పది కేసుల్లో పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులకు దొరకుండతప్పించుక తిరుగుతున్న అంగూర్ బాయ్...
- కర్వాన్‌లో ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన అంగూర్ బాయ్...



**అక్షర వేదం/దుల్ పేట్:** ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పిలువబ డుతున్న అంగూర్ బాయ్‌ని కార్వాన్ ప్రాంతంలో ఎస్ టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు.గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడుగెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసుల్లోను, మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసుల్లోను ఆసిఫ్ నగర్ , గౌరారం స్టేషన్లలో పది కేసుల్లో ముద్దయిగా ఉంది. ఈ కేసుల్లో అరెస్టు చేయడానికి ఎక్సైజ్, పోలీసులు ఎన్నిమార్లు నిఘా పెట్టిన అంగూర్ బాయ్ తప్పించుకొని తిరుగుతొంది.ఇప్పటికే 13 కేసుల్లో నిందితురాలుగా జైలుకు వెళ్లి వచ్చింది. కోర్టుల చుట్టు తిరుగుతుంది. అంగూర్ బాయ్ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పది నుంచి 15 మందిపై ఐదు నుంచి పది కేసులు ఉన్నాయి. ధూల్‌పేట్‌లో గంజాయి హూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో అరితేరిన అంగూర్ బాయ్‌ని అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా అరెస్టు చేశారు.అంగూర్ బాయ్‌ని అరెస్టు చేసిన ఎస్ టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలి

- ఎస్సీ లోని 59 ఉప కులాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి
- జిల్లా యూనిట్‌గా కల్పించే ఉద్యోగాలలో జిల్లా జనాభా దామాషా ప్రకారమే రిజర్వేషన్ల శాతం అమలు చేయాలి
- విలేకరుల సమావేశంలో టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్

**అక్షర వేదం/ఖమ్మం, డిసెంబర్ 12:** వర్గీకరణతో ఎస్సీలోని అన్ని కులాలకు న్యాయం జరగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ప్రతిష్టంగా అమలుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేసి జిల్లాల వారీగా దళిత సంఘాలు, మేధావుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో ఎస్సీలోని 59 ఉప కులాలకు వారి జనాభా దామోషా ప్రకారం రిజర్వేషన్ శాతం కల్పించాలన్నారు. జిల్లా యూనిట్ గా నియమించే ఎటువంటి ఉద్యోగా లలోనైనా జిల్లాలోని ఆయా ఎస్సీ కులాల జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్ల శాతం అమలు చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రైవేటు రంగాలలో కూడా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో ఎస్సీ కులాలలో ఎక్కువ శాతం ఉన్నవారికి సీట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా నామినేటెడ్, దేవాలయ కమిటీలలో కూడా ఎస్సీ వర్గీకరణను పటిష్టంగా అమలుచేసే విధంగా చట్టం చేయాలని అన్నారు.**"తెలంగాణ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి"** ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎస్సీ వర్గీకరణపై అధ్యయన కోసం ఖమ్మం కు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు పైన తెలిపిన వివిధ అంశాలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కస్తాల క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి...



**అక్షర వేదం/వనపర్తి:** బుధవారం సాయంత్రం స్థానిక వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటి పరిధిలో డ్రైనేజీ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటనలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న డ్రైనేజీ కాలువలో పడి సాకలి వెంకట స్వామి మృతి చెందాడు. విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొనిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏసుక్రీస్తు జన్మదిన వేడుక



**అక్షర వేదం/మంథని:** ఏసుక్రీస్తు జన్మ పవిత్రమైనదని ఐఎంఐ ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో మంథని ఫీల్డ్ పాస్టర్ల సహవాస కూడిక జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని,నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవన్నారు. క్రిస్మస్ కేకలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఇసి కోశాధికారి వల్లూరి ప్రభాకర్, ఫీల్డ్ పెద్దలు మార్కు, ఆదాము,పాస్టర్లు మహేష్, శామ్యూల్, రాజేష్,కోటేష్, చందు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మేకు మద్దతు తెలిపిన బహుజన్ సమాజ్ పార్టీ...



**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా ఇన్ పట్టణ పరిధిలో గత మూడు రోజులుగా జరుగుతున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఏరుకుల రాజనర్సయ్య మద్దతు తెలిపినారు. జిల్లా ఉపాధ్యక్షులు నర్లగోపాల్ యాదవ్, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి అనిల్, రామగుండం నాయకులు జింక ఉదయ్, పెద్దప ల్లి పట్టణఅధ్యక్షురాలు రామిళ్ళ శారద పాల్గొని మద్దతు తెలిపినారు

# రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి

**అక్షర వేదం/కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12:** కరీంనగర్ పట్టణంలోని 18వ డివిజన్ లో లయన్స్ క్లబ్ రేకుర్తి కంటి ఆసుపత్రిని గురువారం లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి తాష హెడంరిచ్, నేత్ర వైద్యశాలను సందర్శించారు. అనంతరం లెన్సో మీటర్ పరికరాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి. ఆసుపత్రి పని విధానాన్ని, శుభ్రతను అభినందించారు. ఆసుపత్రికి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వరా సహకారం అందిస్తామని తెలియచేసారు.

# నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**అక్షర వేదం/చిట్యాల, డిసెంబర్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల వాస్తవ్యులు చి.క్యాతరాజు వంశీ వెడ్స్ చి.ల.సౌ హిమ శ్రీ గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.వారి వెంట చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్,మాజీ ఎంపీటీసీ పిట్ట సురేందర్,సీనియర్ నాయకులు పాండ్రాల వీరాస్వామి, రవీందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.